రాగం: సెంజురిటి

తాళం: ఆది

శరణు శరణు వేదశాస్త్రనిపుణ నీకు

అరుదైన రామకార్యదురంధరా

1. హనుమంతరాయ అంజనాతనయా

ఘనవాయుసుత దివ్యకామరూప

అనుపమ లంకాదహన వారధిలంఘున

జనసురనుత కలశాపురనివాస

2. సీతాశోకనాశన సంజీవశైలాకర్షణ

ఆతతప్రతాపశౌర్య అసురాంతక

కౌతుక శ్రీవేంకటేశు కరుణాసమేత

శాతకుంభవర్ణ కలశాపురనివాస